ప్రజాశక్తి

శుక్రవారం 19 ఏప్రిల్ 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

నామినేషన్ల కోలాహలం..!

- తొలి రోజు తొమ్మిది మంది దాఖలు
- కోవూరులో ప్రసన్న, ప్రశాంతిరెడ్డి
- కావలిలో రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి
- కోవూరులో కొద్దిసేపు ఉద్రిక్తత

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జిల్లా వ్యాపితంగా నామినేషన్లు కోలాహలంగా గురువారం ప్రారంభమయ్యాయి. నెల్లూరు పార్లమెంట్, ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల సంబంధించి ఆర్‌ఒలు నోటిఫికేషన్ విడుదల చేశారు. జిల్లా వ్యాపితంగా తొమ్మిది మంది అభ్యర్థులు, 14 సెట్లను దాఖలు చేశారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రిపబ్లిక్‌పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా ఎస్‌కె మహబూబ్ బాషా నామినేషన్ దాఖలు చేశారు. కలెక్టరేట్‌లో ఆర్‌ఒ హరినారాయణ్‌కు

పార్లమెంట్ అభ్యర్థిగా ఎస్‌కె మాబు నామినేషన్ దాఖలు చేసున్న దృశ్యం

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లా వ్యాపితంగా అధికారులు ఎన్నికల నోటిపికేషన్ విడుదల చేశారు. ఉదయం జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్‌తో పాటు, ఎనిమిది అసెంబ్లీ నియోకవర్గాల పరిధిలో ఆర్‌ఒలు నోటిపికేషన్ విడుదల చేశారు. తొలి రోజు జిల్లా వ్యాపితంగా తొమ్మిది నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధానంగా కోవూరు అసెంబ్లీ స్థానానికి ఒకే రోజు వైసిపి తరపున నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, టిడిపి తరపున కూటమి అభ్యర్థి ప్రశాంతిరెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. ఇక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. తొలిరోజు ప్రశాంతంగా నామినేషన్ ప్రక్రియ కొనసాగింది.

ఉత్కంఠ

అందజేశారు. జిల్లాలో రేపుతోన్న కోవూరు అసెంబ్లీ నియోజకర్గంలో ప్రధాన అభ్యర్థులు ఒకే రోజు నామినేషన్లు దాఖలు చేశారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి కోవూరు తహశీల్దారు కార్యాలయంలో ఎన్నికల అధికారి మాధవన్‌కు అందజేశారు. డమ్మీ

నామినేషన్లు దాఖలు చేస్తున్న ప్రశాంతిరెడ్డి

కోవూరు వైసిపి అభ్యర్థి ప్రసన్నకుమార్‌రెడ్డి

అభ్యర్థిగా తన కుమారుడు నల్లపురెడ్డి రంజిత్‌రెడ్డి రెండు సెట్లు దాఖలు చేశారు. ప్రజలు తనను ఆదరిస్తారని ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. నియోజకర్గం నుంచి పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు తరలొచ్చారు. కోవూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. నెల్లూరు

నోటిఫికేషన్ విడుదల చేశాం ..

ప్రశాంతంగా నామినేషన్ ప్రక్రియ - జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జిల్లాలో గురువారం ఉదయం సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. హరినారాయణన్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్లో ఎస్.పి ఆరిఫ్ హఫీస్‌తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహి ంచారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో గురు వారం నుంచి నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు 8 అసెంబ్లీ నియోజ కవర్గాల్లో ఎన్నికల నామి నేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. 18 నుంచి 25వ తేదీ వరకు ఎన్నికల నామి నేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈనెల 26వ తేదీన నామినేషన్లు పరిశీలన, 29వ తేదీన

మీడియాతో మాట్లాడుతోన్న కలెక్టర్ హరినారాయణన్ పక్కన ఎస్‌పి అరీఫ్

నామినేషన్ల ఉపసంహరణ జరుగుతుం దన్నారు. అనంతరం అభ్యర్థుల తుదిజాబితా విడుదల చేయడంతోపాటు, గుర్తులు కేట ాయిస్తామని తెలిపారు. ఎన్నికల నామి నేషన్లు సెలవు దినములలో తీసుకోవడం జరగద న్నారు మే13శ్రీపోలింగ్ జరుగుతాయన్నారు. ఓట్ల లెక్కింపు జూన్ 4వ తేదీన జరుగు తుందని తెలిపారు. జూన్ 6వ ▶ 2లో

ఎస్‌ఎఫ్‌ఐ ఆందోళన

ప్రజాశక్తి-నెల్లూరు : ముత్తుకూరు, మండలం, బ్రహ్మదేవిలోని నారాయణ జూనియర్ కళాశాల ఎదుట ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆందోళణ చేపట్టింది. వేసవి సెలవులు ప్రకటించినప్పటికీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తుండటంతో అందుకు నిరసనగా ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వి.నరేంద్ర ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ బోర్డు మార్చి 28 నుంచి అధికారికంగా ఇంటర్ విద్యార్థులకు సెలవులు

ఆందోళన చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ప్రకటించిందన్నారు. వీటిని పట్టించుకోని పలు ప్రయివేటు, కార్పొరేట్, ఇంటర్ కళాశాలల్లో కళాశాల తరగతులను ▶ 2లో

సివిల్స్ విజేతకు సన్మానం ▶ 8లో

బూత్ స్థాయిలో ఓటర్లను చైతన్యపరచాలి ▶ 8లో

24 లోపు ఓటరు తుది జాబితా : కలెక్టర్

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు

టిడిపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ కందుకూరు పట్టణం లోని 17, 18 వార్డుల్లో గురు వారం ఇంటింటి ప్రచారం జరిగింది. కందుకూరు నియోజ కవర్గం టిడిపికూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య బంగారమ్మ గుడి ప్రాంతంలో ఓటర్లను అభ్యర్థించారు. రాబోయే ఎన్నికల్లో ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుని ఆశీర్వ దించాలని కరారు. .పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో 17,18 వార్డుల అధ్యక్షులు దివి శ్రీనివాసులు, నగర జయకష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య, కందుకూరు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ ఉపాధ్యక్షుడు షేక్ ఫిరోజ్, కాకుమాని మాల్యాద్రి, అమర రామలింగయ్య, అత్తింటి

ప్రచారం నిర్వహిస్తున్న ఇంటూరి సౌజన్య

మాధవరావు, దివి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉలవపాడు : కందుకూరు నియోజకవర్గం టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి యోగి రెడ్డి ప్రభాకర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ గురువారం టిడిపి ఆధ్వర్యంలో ఉలవపాడు కొత్తూరు, సొసైటీ బజారు, కష్ణుడి గుడి సెంటర్, ఏరియాల్లో ఇంటింటి ప్రచార చేశారు. గ్రామ పార్టీ అధ్యక్షులు అంచు పోగు వాసు, మండల మహిళా కమిటీ అధ్యక్షులు ప్రభావతి ,ఎంపీటీసీ సభ్యురాలు దార్ల ఎలమందమ్మ, టిడిపి నాయకులు ▶ 2లో

పోలీస్టేషన్‌లో తనిఖీ చేస్తున్న ఎస్‌పి

పోలీస్టేషన్‌లో ఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో దర్గామిట్ట పోలీస్టేషన్‌ను ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ పరిధులు, భౌగోళిక స్థితిగతులు, క్రిటికల్ పోలింగు స్టేషన్లు, తాజా పరిస్థితులు, తదితర వివరాలపై ఆరాతీశారు. అనంతరం దర్గామిట్ట స్టేషన్ పరిధిలో జరిగే ప్రముఖ పండుగలు, ఉత్సవాలు, ఇతర కార్యక్రమాలను తెలుసు కున్నారు. సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలకు అతీతంగా సమస్యలు సష్టించే వ్యక్తులను గుర్తించి వెంటనే బైండోవర్ చేయాలన్నారు. అనుమానితులపై నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల సంఘం విధివిధానాలను పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగే విధంగా అందరూ సహకరించాలన్నారు.

జిల్లా అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : నెల్లూరు అభివృద్ధికి శక్తివంచన లేకుండా చిత్తశుద్ధితో కృషి చేస్తానని నెల్లూరు వైసిపి పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గం 53,54 వ డివిజన్‌లలో సిటి అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. 53,54 డివిజన్ల పరిధిలోని వివిధ కాలనీలలోని ప్రతి ఇంటికీ తిరుగుతూ వచ్చే ఐదేళ్ల కాలంలో ఏయే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామో వివరించే బ్రోచర్లు పంచుతూ వైసిపికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారువిజయ సాయిరెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ మంత్రిగా నారాయణ నెల్లూరు కార్పొరేషన్ అభివృద్ధికి రూ.5,200 కోట్లు వ్యయం చేసినట్టు ఆయన చెబుతున్నారని, వేల కోట్లతో పనులు జరిగితే ఈ నగరం ఇలా ఉండేదా అని టీడీపీ అభ్యర్థి నారాయణను ప్రశ్నించారు.. మంత్రిగా

విజయసాయిరెడ్డి, ఖలీల్‌ను గజమాలతో సత్కరిస్తున్న శ్రేణులు

ఆయన నెల్లూరుకి చెసింది ఏమీ లేదన్నారు.54 డివిజన్ ఇస్లాంపేట, జనార్ధన్ రెడ్డి కాలనీ, వెంకటేశ్వరపురంలో డ్రెయినేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తామన్నారు..రాబోయే ఐదేళ్ల కాలంలో ఈ కాలనీలలో అన్ని మౌలిక సదుపాయాల కల్పిస్తామన్నారు. వెంకటేశ్వం పురం టిడ్కో ఇళ్ల చుట్టూ ఉన్న ప్రాంతాన్ని అభివద్ధి చేసి దానికి రవాణా సదుపాయాల కల్పిస్తామని హామీ ఇచ్చారు.. వెంకటేశ ్వరపురం నుంచి గాంధీ గిరిజన కాలనీకి అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.

ఎస్ఎఫ్ఐ ఆందోళన

మొదటి పేజీ తరువాయి

నిర్వహిస్తు విద్యార్థులను మానసిక వేదనకు గురిచేస్తున్నారన్నారు. బ్రహ్మదేవి గ్రామంలోని నారాయణ జూనియర్ కళాశాలను తాము సందర్శించగా విద్యార్థులకు తరగతులు నిర్వహించడం గుర్తించామన్నారు. దీనిపై ఆర్ఐఒ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నగర్ కార్యదర్శి డి.చరణ్ ఎస్ఎఫ్ఐ నాయకులు విష్ణు, శివాజీ,సంతోష్,కార్తీక్,సుధీర్ ఉన్నారు.

నోటిఫికేషన్ విడుదల చేశాం..

మొదటి పేజీ తరువాయి

తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు.జిల్లాలో సార్వత్రిక ఎన్నికలను పరిశీలించడానికి వ్యయ పరిశీలకులు ఇప్పటికే జిల్లాకు వచ్చారన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు, పోలీసు పరిశీలకులు ఈ నెల 24 వ తేదీన జిల్లాకు వస్తారన్నారు. ఎన్నికల పోలింగ్ ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటలకు జరుగుతుందన్నారు. గురువారం నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక నామినేషన్ వేశారన్నారు. జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాలలో 9 మంది 14నామినేషన్లు వేశారన్నారు. ఎస్.పి ఆరిఫ్ హాఫీస్ మాట్లాడుతూ జిల్లాలోఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నాటినుంచి ఎన్నికల ప్రవర్తన నియ మావళిని అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉందని చెప్పారు. జిల్లాలో నగదు, మద్యం అక్రమ రవాణా జరగకుండా 18 చెక్ పోస్ట్ లను జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు ఒక కోటి 78 లక్షల రూపాయల నగదును చెక్ పోస్టుల్లో తనిఖీలు చేపట్టి సీజ్ చేశారన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ అంజన సిన్హా, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల కోలాహలం..!

మొదటి పేజీ తరువాయి

పార్లమెంట్ ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణ, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ వెంట వచ్చారు. ఆమె నామినేషన్లు వేశారు. మా గెలుపునకు, కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి తొలి మెట్టని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో వారికి మంచి చేయాలనే లక్ష్యంతో తాము ప్రజల ముందుకు వచ్చామన్నారు. కావలి నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి రెండు సెట్లు దాఖలు చేశారు. ఆయన సతీమణి రామిరెడ్డి ఆదిలక్ష్మీ మరో రెండు సెట్లు వేశారు. ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు వెంట వచ్చారు. కావలి ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్ఒ శ్రీనునాయక్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. కావలిలో బిఎస్‌పి అభ్యర్థిగా గుంజి వెంకటేశ్వర్లు నామినేషన్ వేశారు. ఆత్మకూరు నియోజకవర్గం నుంచి యోగా తులశ్రీ పార్టీ అభ్యర్థిగా నెల్లూరు కృష్ణారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తరపున మాజీ మేయర్ బానుశ్రీ ఒక సెట్ దాఖలు చేశారు. ఉదయగిరి నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా చెరుకూరు వేణుగోపాల్ నామినేషన్ వేశారు. తొలి రోజు జిల్లా వ్యాపితంగా టిడిపి, వైసిపి, బిఎస్‌పి, ఇండిపెండెట్ అభ్యర్థులు తొమ్మిది మంది 14 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు.

సుదర్శన యాగం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, సౌజన్య దంపతులు గురువారం సుదర్శన నారసింహ యాగం నిర్వహించారు. కందుకూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు మండలం శ్రీరంగరాజపురం (మదనగోపాలపురం) గ్రామస్తుల ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. గురువారం గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన నాగేశ్వరరావును స్థానికులు స్వాగతం పలికారు. గుంటక శ్రీనుతో పాటు ఆయన ఆధ్వర్యంలో మెండా విక్రమ్, కనపర్తి ప్రసాద్, చిన్న బ్రహ్మయ్య వైసిపికి చెందిన పలు కుటుంబాలు వారు కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం కండువాలు కప్పుకున్నారు. కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో... వంకదారి శ్రీను, కుర్రా శ్రీరాములు, పూనూరి వీరారెడ్డి, పొట్లూరి శ్రీను, బత్తల బ్రహ్మయ్య, బత్తల పెద్ద బ్రహ్మయ్య, రావుల రవి, బుస్సారెడ్డి కష్ణారెడ్డి, చిరంజీవిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఓగూరు ఎస్సీకాలనీలో

కందుకూరు మండలం

ఓగూరు ఎస్సీ కాలనీలో వైసిపికి చెందిన పలు కుటుంబాల వారు గురువారం రాత్రి తెలుగుదేశం పార్టీలో చేరారు. పల్లె రఘుబాబు, రవిబాబు, మేడికొండ మనోజ్ కుమార్, మెడబలిమి మధుబాబు, మాధవ రావు, బల్లికూర తిరుపతిస్వామి, గొర్రెముచ్చు శ్రీను, బూసి రవితేజ, ఏపూరి సింగయ్య, కార్తీక్ సహా పలు కుటుంబాల వారు కందుకూరు నియోజకవర్గ ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. ఎస్సీ కాలనీ నాయకులు ఏపూరి మాలకొండయ్య, కొండలరావు బల్లికూర వెంకటేశ్వర్లు, ఏపూరి మాల కొండయ్య, అండ్రా మాల్యాద్రి ల ఆధ్వర్యంలో వీరు పార్టీలో చేరగా నాగేశ్వర రావు వారిని సాదరంగా ఆహ్వానించారు. ఓగూరులో జరిగిన కార్యక్రమంలో ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పార్టీ నాయకులు అల్లం వెంకటేశ్వర్లు, గుళ్ళా శ్రీనివాసులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు ఉన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

మొదటి పేజీ తరువాయి

మల్లవరపు సుబ్బారెడ్డి, దార్ల కోటేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు తొట్టెంపూడి మాలాద్రి ,గండు వెంకటేశ్వర్లు ఉన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు తరపున మండలంలోని పెద్దపవని గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం పెద్దపవని గ్రామ టిడిపి అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య ఆధ్వర్యంలో ఈ ప్రచార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎస్టీ కాలనీలో ఇంటింటికి తిరిగి తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గం నుండి ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. నాయకులు రామిశెట్టి మాలకొండయ్య ధనుము మధు, నీలం మాధవరావు, కరీముల్ల, రాఘవేంద్ర, కొండల రావు హిదయతుల్లా,వినయ్, జనసేనా నాయకులు ప్రకాశ్ ఉన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఉలవపాడు మండలం అలగాయపాలెం గ్రామస్తులు కందుకూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీ వీడి బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో వైసిపిలో చేరాయి. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ పట్ల, తనపట్ల చూపిస్తున్న అభిమానానికి పులకరించి పోయానన్నారు. ఇదే ఉత్సాహంతో ఎన్నికల చివర వరకు పని చేయాలని సూచించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత ప్రాముఖ్యత కల్పిస్తామని తెలిపారు.వైసిపిలో చేరిన వారిలో వారిలో వాయల శ్రీని వాసులు,



వాయిల తిరుపతి, వాయిల పోలయ్య, వాయిల రమేష్, వాయిల తిరుపతి, వెల్లంగారి రాములు , నాన్నగారి రాములు, వాయల అంజయ్య,నాన్నగారి పోలయ్య తదితరులు పార్టీలో చేరారు. బుర్రా మధుసూదన్ యాదవ్ పార్టీ కండువాలు కప్పి వైఎస్ఆర్ కుటుంబం లోకి వారిని హదయపూర్వక ఆహ్వానించారు వైయస్సార్సీపి మండల నాయకులు తెడ్డు శ్రీనివాసరెడ్డి, ఎంపిపీ ప్రతినిధి వాయల మోహన్ బాబు, కటారి తిరుపతిరావు, తెడ్డు చిన్న శ్రీనివాసులు ఉన్నారు.

వలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి -ఉలవపాడు : ఉలవపాడు మండలం భీమవరం గ్రామపంచాయతీ పరిధిలోని ఒకటి రెండు సచివాలయ పరిధిలో గురువారంనాడు 16 మంది వాలంటర్లు మూకుమ్మడిగా రాజీనామాలు గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మీలతకు సమర్పించారు. పంచాయతీ పరిధిలో 27 మంది వాలంటీర్లు ఉండగా 16 మంది రాజీనామాలు చేశారు మిగతావారు కూడా చేస్తారని పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అందించి ప్రజల మనసులను స్వర గున్నాము అని పేర్పేర్కొన్నారు. కానీ ఎన్నికల్లో ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు జగనన్న గెలుపు కోసం పని చేయలేక పోతున్నందుకు వాలంటీర్ పోస్ట్ అవసరం లేదని రాజీనామా చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం గ్రామం వైఎస్ఆర్సిపి నాయకులు చీమకుర్తి కష్ణారెడ్డి, ఆలూరు రమేష్, దేవండ్ల లక్ష్మి తేజ, పాలవల్లి అమర్నాథ రెడ్డి, సూరే వెంకటరెడ్డి, చింతం వెంకా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు : గుడ్లూరు మండలం చేవూరు సచివాలయం పరిధిలో ఉన్న 13 మంది వాలంటీర్లు వ్యక్తిగత కారణాలతో వాల్టర్ ల పదవికి రాజీనామా చేసినట్లు ఎంపీడీవో వై వెంకటేశ్వర్లు తెలిపారు

చెట్టును ఢీకొన్న ఆటో

డ్రైవర్‌తోపాటు 13 మందికి గాయాలు

ప్రజాశక్తి-గుడ్లూరు

మిరపకాయల కోత కోసం బయలుదేరిన మహిళ కూలీల ఆటో గుడ్లూరు మండలం తెట్టు- పోట్లూరు మధ్యలో ఆర్ అండ్ బి రహదారి పక్కన ఉన్న చెట్టుని అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న 13 మంది మహిళా కూలీలకు ఆటో డ్రైవర్‌కు గాయాలు తగిలిన సంఘటన గురువారం ఉదయం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో కావలి నుంచి గుడ్లూరు వస్తున్న ఆర్‌టిసి బస్సు డ్రైవరు ప్రమాదాన్ని గమనించి సహకారంతో ఆటోలో చిక్కుకుపోయిన మహిళ కూలీల ను సురక్షితంగా బయటకు తీసి 108 అంబులెన్స్ ద్వారా కావలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తీవ్ర తీవ్రంగా గాయపడిన పొట్టమ్మ, సుబ్బమ్మ అనే వారిని మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించారు. వెంకటరమణమ్మ .జాలమ్మ. గోవిందమ్మ. సుబ్బరత్తమ్మ .జయమ్మ. రమణమ్మ. ఓనమ్మ. కొండూరి కుమారి. రాములమ్మ. వెంకట రమణమ్మ .జయలక్ష్మి. మంగమ్మ ఆటో డ్రైవర్ మదనకి గాయాలు తగిలినట్లు ఉన్నారు. కావలి మండలంలోని వెంకటేశ్వరపురం అన్నగారు పాలయానికి చెందిన 13 మంది మహిళ కూలీలు మిరపకాయల కోతల కోసం ఆటోలో

బయలుదేరితెట్టు నుంచి గుడ్లూరు వస్తూ ఉండగా పొట్లూరు చెమిడిపాడు మధ్యలో రాళ్ల వాగు దగ్గరకు రాగానే రోడ్డు పక్కన ఉన్న చెట్టుని ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు దర్యాప్తున్న చేస్తున్నారు.

గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రమాద వశాత్తు బాణాసంచా నిప్పులు పడి గడ్డివామి దగ్ధమైంది. వివరా ల్లోకి వెళితే...మాజీ మంత్రి చంద్రమో హన్ రెడ్డి బుధవారం రాత్రి మండలంలోని ఇస్కపాలెం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కా ల్చిన బాణా సంచా నుంచి వెలువడిన నిప్పురవ్వలు తేలిమేటి మణి అనే రైతుకు చెందిన గడ్డివామిపై పడ్డాయి. దాంతో గడ్డివామి పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనతో రైతు తేలి మేటి మణికి రూ.50 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లింది. దాంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. జరిగిన నష్టం విషయంలో ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని బాధితుడు మణి కోరారు. బాధితుడు మణికి చంద్రమో హన్ రెడ్డి ఆర్థిక సాయం చేయనున్నట్లు సమాచారం.

సిసి రోడ్డుపై తొలగించని గడులు..!

-నిరూపయోగంగా మారిన రోడ్డు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

నిర్మాణం అనంతరం క్యూరింగ్ కోసం ఏర్పాటు చేసిన గడులు తొలగించక పోవడంతో వాహనాల రాక పోకలకు ఇబ్బందులు ఎదురవుతుండడమే కాకుండా నిరూపయోగంగా మారిన సిమెంట్ రోడ్డు ఉదంతమిది. నిరూప యోగంగా మారిన కోట్లాది రూపాయల సిమెంట్ రోడ్డు గురించి వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని ఇస్కపాలెం గ్రామం గుండా వెళ్లే ఆర్‌అండ్‌బి రోడ్డును నెల రోజుల క్రితం సిమెంట్‌తో నిర్మించడం జరిగింది. రోడ్డు నిర్మాణం అనంతరం క్యూరింగ్ కోసం కాంట్రాక్టర్ గడులు ఏర్పాటు చేశారు. క్యూరింగ్ ఏర్పాటు చేసిన గడులను తొలగించ కుండా వదిలేసి వెళ్లిపోయారు. దాంతో

ఈ రోడ్డు పై ప్రయాణం వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలకు ప్రమా దాలు సంభవిస్తున్నాయి. అంతేకాకుండా గడులు తొలగించక పోవడంతో సగం రోడ్డు ఉపయోగంలో లేకుండా పోయింది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు స్పందించక పోవడం పట్ల వాహనాల చోదకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు జోక్యం చేసుకొని సిమెంట్ రోడ్డుపై ఏర్పాటు చేసిన గడులను, దుమ్ము దూళిని తొలగించి ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఎదు రవు తున్న ఇబ్బందులు తొలగించాల్సిన అ వసరం ఎంతైనా ఉంది.

సన్మానిస్తున్న దృశ్యం

కార్యకర్తలను ఆదుకుంటాం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకూ ప్రత్యేక గుర్తింపుతో పాటు వారిని అన్ని రకాలుగా ఆదుకుంటామని టిడిపి పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆయన నివాసంలో అన్నంగి రమణయ్య యాదవ్, డబ్బుగుంట వెంగయ్య యాదవ్, పాలకుర్తి శ్రీనివాసులు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు రూరల్‌లో ఇంకా అనేక డివిజన్ల నుంచి చేరికలు ఉండబోతున్నాయన్నారు.కొత్తగా తెలుగుదేశం పార్టీలో చేరే నాయకులందరికి అన్ని రకాలుగా తగిన ప్రోత్సాహాన్ని ఇస్తామన్నారు. నెల రోజులు కష్టపడి పని చేయండి.. ఐదు సంవత్సరాలు మీ శ్రేయస్ కోసం పని చేస్తామన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నీ ఎంపిగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించుకుందామని తెలిపారు. కార్యక్రమంలో 20 డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్, టిడిపి నాయకులు దారా మల్లి, దిలీప్ రెడ్డి, నాటకరాణి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

'వైసిపిది అరాచక పాలన'

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సర్వేపల్లి నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి సివి శేషారెడ్డి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 65 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఇలాంటి వికత పాలనను చూడలేదన్నారు. తాను పదేళ్ల ఎమ్మెల్యేగా పనిచేసినా, మరో పదేళ్లు సోమిరెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగినా సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధికి

మాట్లాడుతున్న సివి శేషారెడ్డి

అహర్నిశలు కషి చేశారన్నారు. ఏ ఊరికి వెళ్లినా కాంగ్రెస్ హయాంలో నేను, టీడీపీ హయాంలో సోమిరెడ్డి చేసినా పనులే కనిపిస్తున్నాయన్నారు. ప్రశాంతతకు మారుపేరైన సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రస్తుతం నీతి, నిజాయతీ లేని ఆటవిక పాలన సాగుతోందన్నారు.ఇసుక, గ్రావెల్, వైట్ క్వార్జ్ తదితర ప్రకతి సంపదను దోపిడీకి గురవుతున్న నియోజక వర్గంగా సర్వేపల్లికి పేరు రావడం చాలా బాధగా ఉందన్నారు.అక్రమ మైనింగ్ పై పోరాటం చేపట్టిన సోమిరెడ్డిపై దాడి చేయడానికి హిజ్రాలను ఉసిగొల్పడం వైసీపీ పాలనలో కాకాణి గోవర్ధన్ రెడ్డి వికత చేష్టలకు పరాకాష్ట అన్నారు. సర్వేపల్లి రిజర్వాయర్ తో పాటు కనుపూరు చెరువులో మట్టితవ్వకాలకు తెరలేపి నిలువుదోపిడీ చేశారన్నారు. ఆలీబాబా 40 దొంగల్లా మారి నియోజక వర్గాన్ని దోచుకుంటుంటే ప్రజా నాయకుల్లా ఎంతో బాధకు గురయ్యా మన్నారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ తెల్లగుంట గ్రామానికి చెందిన ఏటుకూరి వెంకటేశ్వర్లు, సహా పలువురు వైసిపి కీలక నేతలు టిడిపిలో చేరడంతో బోగోలు వైసిపికి భారీ గండి పడింది. బోగోలు టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరావు, మండల ఎలక్షన్ పరిశీలకులు దగుమాటి వేణుగోపాల్ రెడ్డి, భరత్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి టిడిపిలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కావలి టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కావ్య క్రిష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి, కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాడన్న నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో తెల్లగుంట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Principal Junior Civil Judge, Gudur

O.S.No. 89 / 2023

Manchikalapati Lakshmi Narasimha Rao - Plaintiff

Vs

Syed Asif @ Sayed Asif - Defendant

To,
Syed Asif @ Sayed Asif,
Son of **Syed Ismail,** R/o D.No. 8-838-3, Muslim Street, Ranganayakulapet, Nellore City-524001, SPSR Nellore District.

Notice

పై నెంబరున వాది రిజిష్టర్డ్ మార్టిగేజ్ తాలూకు బాకీ వసూలు కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే16-05-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Saleem, M.A., B.L.,
U.Visweswara Rao, B.Com., B.L.,
Sk. Mohammad Azad, M.B.A., L.L.B.,
వాది తరపున న్యాయవాదులు, నెల్లూరు.
సెల్: **94404 65646**

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిపిఐ, సిపిఎం కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థి షేక్ గౌస్ మొహిద్దిన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని సిపిఐ సిపిఎం కాంగ్రెస్ ఆమ్ ఆద్మీ తదితర పార్టీలు కలిసి ఇండియా బ్లాక్ ఏర్పాటు చేసి తద్వారా దేశంలో బిజెపి పాలనకు చమర గీతం పాడాలని తద్వారా రాజ్యాంగ పరిరక్షణ చేయటం మన బాధ్యత అని అందుకే ఇండియా కూటమి మీద ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని అన్నారు. సిపిఎం నాయకులు జీ

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన పోవాలంటే ఇండియా కూటమి అభ్యర్థులని గెలిపించాలని అన్నారు. కందుకూరు కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి షేక్ గౌస్ మొహిద్దిన్ మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలలో నాపై నమ్మకం ఉన్నందుకే హై కమాండ్ నాపై నమ్మకంతో టిక్కెట్ ఇవ్వడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కందుకూరు ప్రాంతం నాకు ప్రతి అంగుళం తెలుసని నేను లోకల్ వ్యక్తినని, ఆదరించి నాకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. సిపిఐ సిపిఎం నాయకులు బి. సురేష్ బాబు, ఎస్ఏ గౌస్ మాట్లాడుతూ దేశ రాష్ట్ర పరిస్థితులు మెరుగుపడాలంటే ఇండియా కూటమి అభ్యర్థులకు గెలవాలని తద్వారా మతతత్వ పార్టీలను పారద్రోలి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటే ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న గౌస్ మొహిద్దిన్ కి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జీవి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిహెచ్ నరేష్, సిపిఐ నాయకులు ఆనంద్ మోహన్, బాల బ్రహ్మాచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

చర్యలు తప్పనిసరి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ప్రభుత్వ అధికారులు ఎన్నికల ప్రచారాలలో పాల్గొంటే చర్యలు తప్పవని ఎంపిడిఓ సాయిలహరి హెచ్చరించారు. ఇందుకూరుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఎలక్షన్ కోడ్‌కు వైలేషన్‌గా ఉన్న అన్ని తొలగించడం జరిగిందన్నారు. ప్రజలు గాని అధికారులు కానీ ఎలక్షన్ కోడ్ ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పన్నన్నారు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 847 / 2022

Canara Bank, Brindavanam Branch, Nellore City, Represented by its **Branch Manager** - Plaintiff

Vs

1. M/s. Krishna Ghee Sweets Home Foods & Bakers, rep. by its Prop: **Kete Venkateswarlu Reddy,**
2. Polavarapu Jayaramaiah - Defendants

Notice

To,
D2. Polavarapu Jayaramaiah,
S/o **Chandraiah,** residing at D.No.3-3-141, Nawabpet, Nellore City, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే06-05-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

భారతదేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయలేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసి ఇంటింటికి అందజేస్తున్నారని ఇది దేశంలోనే ఆదర్శమని నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గం స్థానిక 41వ డివిజన్ డమాయదిబ్బలో నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ స్థానిక కార్పొరేటర్ కువ్వాకుల విజయలక్ష్మితో కలిసి ఆమె గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదవాడికి అండ గా నిలబడిన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమే నన్నారు. అటువంటి ప్రభుత్వానికి మనమంతా అండగా నిలబడాల్సిన రోజు వచ్చిందన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని రామదాసు కండ్రిగ గ్రామం నుంచి మంత్రి కాకాణి సమక్షంలో తెలుగుదేశం పార్టీ వీడి వైసిపిలో 10 కుటుంబాలు చేరాయి. ఈ సందర్భంగా మంత్రి కాకాణి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు.అనంతరం సోమిరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన వారు వైసిపిలో కొనసాగుతామని చెప్పారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
శుక్రవారం 19 ఏప్రిల్ 2024

బిజెపితో రాజ్యాంగానికి ప్రమాదం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పదేళ్ళ కాలంలో బిజెపి రాజ్యాంలోని అనేక అంశాలకు తిలోదకాలు ఇచ్చిందని, మళ్లీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగ ప్రమాదంలో పడే పరిస్థితి వస్తుందని ఆత్మకూరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి చేవూరు శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలో సిపిఎం కార్యాలయంలో సిపిఎం నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చేవూరు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ, అమిత్‌షా, అదాని అంబానీలు ఈ దేశాన్ని దోచుకుంటున్నారన్నారు. కులాలను మతాలను విభజించి ఈ దేశాన్ని అరాచకాలు చేస్తున్న బిజెపికి స్వస్తి చెప్పాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని, ప్రతి ఒక్క సోదరి సోదరుడు ఇవాళ ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఒక చరిత్ర కలిగిన ఆత్మకూరు నియోజకవర్గం భారతదేశ స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి ఎంతోమంది గొప్ప నాయకులు ఈ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారన్నారు. ప్రతి ఎన్నికలలో భారత కమ్యూనిస్టు పార్టీ సోదరులు పాత్ర చాలా క్రియాశీలకంగా ఉంటుందని, ప్రతి ఎన్నికల్లో కమ్యూనిస్టు సోదరులు ఎవరిని బలపరిస్తే వారు గెలుపు పొందిన సందర్భాలు అనేకమన్నారు. వచ్చే ఎన్నికలు చాలా కీలకమైన వని ప్రతి ఒక్కరూ ఆలోచించి రాజ్యాంగ ప్రమాదంలో పడే పరిస్థితి ఉన్నందున ఓటు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ దేశంలో అనేక కులాలు మతాలు ఉన్న విశిష్ట భారత దేశంలో హిందువులు క్రైస్తవులు ముస్లింలు బౌద్దులు జైనులు అందరూ కలిసి ఉంటే ఈ దేశంలో కులాలను మతాలను విభజించి బిజెపి నాయకులు పాలిస్తున్నారని విమర్శించారు. ఈ రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పని కూడా జరగకపోగా నిరుద్యోగాన్ని కూడా తాకట్టు పెట్టిన జగన్మోహన్ రెడ్డి, పరిపాలన చేతకాని వ్యక్తి అని విమర్శించారు. లోక్‌సభలో బిజెపి పెట్టిన ప్రతి బిల్లుకు తెలుగుదేశం, వైసిపి ఎంపి అభ్యర్థులు మద్దతు ఇవ్వడాన్ని తప్పుబట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హోదా విభజన చట్టంలో ఎన్నో హామీలు రూపొందిస్తే ఒక్కదాన్ని కూడా నెరవేర్చని జగన్మోహన్ రెడ్డి మళ్లీ ఓటు వేయమని ఎలా అడుగుతారని ప్రశ్నించారు. బిజెపితో జగన్మోహన్ రెడ్డి దోస్తీ పెట్టుకొని రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని, గౌతమ్‌రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిందేమీ లేదని, ప్రస్తుత ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి నియోజకవర్గం చేసిందేమీ లేదని, టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి రామనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ హయాంలో మంత్రిగా అనేక అభివృద్ధి పనులు చేశారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనేక పనులు చేశామని చెప్పడం తప్పులేదన్నారు. కాంగ్రెస్ హయాంలో 100 పడకల హాస్పిటల్, గురుకుల పాఠశాల, పెన్నా బ్రిడ్జి ఇలా ఎన్నో కార్యక్రమాలు జరిగాయన్నారు. కాంగ్రెస్ హయాంలో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు, ప్రతి ఒక్క ఓటరు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపి అభ్యర్థి కొప్పుల రాజు, ఎంఎల్ఎ అభ్యర్థిగా చేవూరు శ్రీధర్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. తాను ఒకసారి గెలిచిన స్థానికంగానే ఉంటానని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడతానని హామీనిచ్చారు. అనంతరం నియోజకవర్గ పరిశీలకులు మధుసూదన్ రావు పార్టీని ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో న్యాయవాది శేషారెడ్డి, ఏపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, కౌలు రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంట లక్ష్మీపతి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వస్రం నాగరాజు, ఏపి రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ ప్రసాద్, కృష్ణమోహన్, మర్రిపాడు కార్యదర్శి రంతుల్లా, రూరల్ కార్యదర్శి రఘురాం, అనంతసాగరం కార్యదర్శి అన్వర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి చేవూరు శ్రీధర్‌రెడ్డి

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని పల్లవోలు, తిక్కవరం గ్రామాల్లో వైసిపి నాయకులు, రైతు విభాగం జిల్లా కార్యదర్శి గంగినేని రవీంద్ర బాబు ఆధ్వర్యంలో గురువారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ పేదల అభివృద్దే ధ్యేయంగా పాలన సాగించిందన్నారు. చదుకునే విద్యార్థులకు విద్యాదీవెన, అమ్మ ఒడి, వసతి దీవెన, నాడు-నేడు కింద పాఠశాలను సుందరంగా తీర్చి దిద్ది కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా విద్యను అందించారన్నారు. జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ఇంటింటికి అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. ఆత్మకూరు ఎంఎల్ఎ అభ్యర్థిగా మేకపాటి విక్రమ్ రెడ్డి, నెల్లూరు ఎంపి అభ్యర్థిగా విజయసాయిరెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ సుబ్బిరెడ్డి, సేవాదల్ జిల్లా కార్యదర్శి నారాయణ స్వామి, మైనారిటీ విభాగం జిల్లా కార్యదర్శి షేక్ మౌలాలి, వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ సుధాకర్, నాయకులు గంగినేని శ్రీనివాసులునాయుడు, ఉర్లగంటి శ్రీనివాసులు రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహులు, రత్నయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

సోమిరెడ్డి సింధురెడ్డి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-వెంకటాచలం : మండలంలోని పుంజులూరుపాడు గ్రామ పంచాయతీలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సోమిరెడ్డి సింధూ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఎంపి అభ్యర్థి వరప్రసాద్ రావులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కుంచి శ్రీనివాసులు యాదవ్, అసనాపురం శ్రీనివాసులు, వేణుగోపాల్ రెడ్డి, గుత్తల నరేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సేవ చేసేందుకు సిద్ధం..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతిక్షణం వారి శ్రేయస్సు కోసం పాటుపడుతూ , రాజకీయాల్లోకి వచ్చానని ఆశీర్వదించి గెలిపిస్తే మరింత సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆమంచర్ల గ్రామానికి చెందిన కూకటి వెంకట కష్ణయ్య, అల్లం సుధాకర్, పసుపులేటి పెంచలయ్య, పసుపులేటి పోలయ్య, వారి మిత్రబృందం, 29వ డివిజన్ మహిళా నేత దేవి, దిలీప్, 31వ డివిజన్ చెందిన మరి కొంతమంది నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఇంటింటికి చేరుతాయన్నారు. సూపర్ సిక్స్ పథకాల వల్ల ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తార న్నారు. నెల్లూరు రూరల్ ప్రజలకు వారి ఇంటి బిడ్డగా అందుబాటులో ఉండి సేవ చేస్తుండడంతో టిడిపిలోకి వలసలు వస్తున్నాయన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి

జి.చెరువుపల్లిలో మన్నేటి ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలం లోని గంగుల వారి చెరువుపల్లిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. గురువారం మండలంలోని గంగుల వారి చెరువుపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి నిర్వహించి, ఆయన ఇంటింటికి తిరికి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఏ గ్రామంలో ప్రచారం నిర్వహించినా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. వైసిపికి ఎందుకు ఓటు వేశామా అని ప్రజలు బాధపడుతున్ననారని తెలిపారు. ఈ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలియజేశారు. దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందని గుర్తు చేశారు. గడిచిన ఐదు సంవత్సరాలలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్నట్లుగా రాష్ట్రం ఉందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్దే ఉదయగిరి నియోజకవర్గంలో కనిపిస్తుందని తెలియజేశారు. గత ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు. ఆగిన అభివృద్ధి కొనసాగాలంటే టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కప్ప శ్రీనివాసరాజు, జనసేన జిల్లా నాయకులు రవీంద్ర, అధ్యక్షులు సురేంద్ర, టిడిపి సీనియర్ ఓబుల్‌రెడ్డి, కిరణ్, కృష్ణ, ప్రవీణరాజు, నారాయణరాజు, శ్రీరాములు పాల్గొన్నారు.



టిడిపిలోకి విరువూరు ఉప సర్పంచ్

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని విరువూరు వైస్ సర్పంచ్ పాలకొల్లు భాస్కర్ రెడ్డి తెలుగుదేశం పార్టీకి జై కొట్టారు. పల్లె పల్లెకు కాకర్ల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం విరువూరు గ్రామానికి చేరుకున్న టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో వైస్‌సర్పంచ్ పాలకొల్లు భాస్కర్ రెడ్డితో పాటు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. వారందరికీ కాకర్ల సురేష్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామ మొత్తంలోని మిగులు భూమిని పేదలకు పంచాలని కోరారు. అధికారంలోకి రాగానే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్ అను నేను గ్రామసభ నిర్వహించి అర్హులైన వారందరికీ పట్టాలు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. అనంతరం పురిటి గడ్డపై మమకారంతో విలాసవంతమైన జీవితాన్ని వదులుకొని ప్రజాసేవకు అంకితం అవుతున్న కాకర్ల సురేష్ వెంట నడవడం కోసం వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆయన నాయకత్వంలోనే రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి చెందుతుందన్నారు. నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. టిడిపిలో చేరిన వారు ఐత అంకయ్య, కె లాదర్, ఐత కేశవరావు, ఆరికట్ల గోపాల్ రెడ్డి, ఐతా ఆంధ్రయ్య, పాలకొల్లు మల్లికార్జున, మాలెం తిరుపతిరెడ్డి, పాలకొల్లు అజయ్ రెడ్డి తదితరులున్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కంభం విజయరామి రెడ్డి, మాజీ ఎంపిపి శ్రీకుర్తి రవీంద్రబాబు, మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ మాలెం రామ్మోహన్ రెడ్డి, మాలెం రఘురాం రెడ్డి, మాలెం హజరత్ రెడ్డి, మామిళ్ళపల్లి తిరుపతిరెడ్డి, బొజ్జల హజరత్ రెడ్డి, ఇతర గ్రామ నాయకులు మండల నాయకులున్నారు. అదేవిధంగా కృష్ణంరాజుపల్లి, కొండాయపాలెం, తొడుగుపల్లి, ధర్మవరం, పెదిరెడ్డిపల్లి, తోటల చెరువుపల్లి, యర్రంరెడ్డిపల్లి, మస్మదాపురం, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన నాయకులు

బూత్‌స్థాయిలో ఓటర్లను చైతన్యపరచాలి

- ఇండియా ఫోరమ్ పార్టీల శ్రేణులకు నేతల దిశానిర్దేశం

ప్రజాశక్తి-నెల్లూరు

బూత్‌లెవల్ స్థాయిలో ఓటర్లను చైతన్యపరిచి పోలింగ్‌లో పాల్గొనేలా చూడాల్సిన అవసరముందని ఇండియా ఫోరమ్‌లోని కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నేతలు పేర్కొన్నారు. గురువారం స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జిల్లాలోని అసెంబ్లీ స్థానాలకు, పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్, సిపిఎం అభ్యర్థులు మూలం రమేష్, కె.రాజు బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాజకీయ ప్రచారం నిర్వహించడంతోపాటు పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఓటర్లకు పోటీ చేస్తున్న అభ్యర్థి గురించి పూర్తి స్థాయిలో వివరించి ఏ విధంగా ఓట్లు అభ్యర్థించాలో, ఓట్లు ఏ తరహాలో రాబట్టుకోవాలో తదితర అంశాలపై దిశా నిర్ధేశం చేసేందుకు దోహద పడు తుందన్నారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి కార్యకర్తలను ఉద్ధేశించి పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విజయం సాధించిన రాజకీయ పార్టీలు బూత్ స్థాయి మీద ఎక్కువ దృష్టి సారిస్తుంటారన్నారు. పార్టీలకు చెందిన కార్యకర్తలు ఒక వ్యూహాత్మకంగా పనిచేయడం ద్వారానే బూత్ స్థాయిలో ఓటింగ్ శాతాన్ని పెంచుకోవచ్చని అభిప్రాయపడ్డారు. సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ, విసికె పార్టీల కార్యకర్తలు అందరూ కలిసి ప్రణాళికాబద్ధంగా ముందుకు నడవాలన్నారు. ఇంటింటికి వెళ్లాలని, కాంగ్రెస్, వామపక్ష పార్టీలు కలిసి ఈ ఎన్నికల్లో ఓటర్ల ముందుకు వస్తున్నాయని, మార్పు ఎందుకు రావాలి, దేశానికి కాంగ్రెస్, వామపక్ష పార్టీల ఆవశ్యకత ఎంతమేరకు ఉందో, గడిచిన 10 ఏళ్లుగా పాలన చేసిన రాజకీయ పార్టీల తీరు, వైఫల్యాలమీద మాట్లాడి ఓటర్లను చైతన్యపరచాలని సూచించారు. కాంగ్రెస్, వామపక్షాలు రెండు కలిసి పనిచేస్తే రానున్న ఐదేళ్లలో జిల్లాలో తిరిగి పూర్వ వైభవాన్ని సాధించుకొనే అవకాశముందన్నారు. ప్రజాసమస్యలు అనేకం ఉన్నాయని, వీటిమీద పనిచేసే పార్టీలు లేకుండా పోయాయన్నారు. అధికారంలో ఉన్న పార్టీలు, ఈ సమస్యలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోటీ చేస్తున్న కొప్పోలు రాజు, నగర నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.రమాదేవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం, రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి షేక్. ఫయాజ్, కోవూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్.మోహన్, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, కె.అజయ్‌కుమార్, గోగుల శ్రీనివాసులు, సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు రామరాజు, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనీల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నెల్లూరు సిటీ అభ్యర్థి మూలం రమేష్
కాంగ్రెస్ నెల్లూరు ఎంపి అభ్యర్థి కె.రాజు

కావలిలో 3 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గం అసెంబ్లీకి తొలిరోజు గురువారం 3నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల అధికారి వి.కె.శీనానాయక్ తెలిపారు. ప్రస్తుత ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఈ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఆయనకు డమ్మీ అభ్యర్థిగా అయన సతీమణి రామిరెడ్డి ఆదిలక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు. బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా గుంజి శ్రీనివాసులు తన నామినేషన్‌ను దాఖలు చేశారు.

ఎంఎల్‌ఎ రామిరెడ్డి నామినేషన్

ప్రజాశక్తి-కావలి

ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గురువారం తన నామినేషన్‌ను దాఖలు చేశారు. కలుగోలమ్మకు ప్రత్యేక పూజలు చేసి రాజ్యసభ సభ్యుడు డాక్టర్ బీద మస్తాన్ రావు, మాజీ శాసనసభ్యుడు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి ప్రదర్శన చేపట్టారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయంలో ఎంఎల్ఎ తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి వి.కె.శీనానాయక్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మీడియాతో మాట్లాడుతూ తన విజయాన్ని ఆకాంక్షిస్తూ పెద్దలు బీద మస్తాన్ రావు, విష్ణువర్ధన్ రెడ్డి తోడుగా నిలవడం ఆనందకరమని తెలిపారు. భారీ మెజార్టీ సాధించి జగనన్నకు కానుకగా ఇవ్వడం ద్వారా కావలికి ప్రత్యేక గుర్తింపు సాధించి సమగ్ర అభివృద్ధికి బంగారు బాటలు వేసుకుందామన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి వైసిపి ముఖ్య నాయకుడు, పరిశీలకుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి హాజరు కావడం విశేషమన్నారు.

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న రామిరెడ్డి

తొలి రోజు ఒక్క నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గ సాధారణ ఎన్నికల గురువారం ఒక నామినేషన్ దాఖలు చేశారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని చేజర్లకు చెందిన యుగ తులసి పార్టీ తరపున నెల్లూరు కృష్ణారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఆత్మకూరులోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయంలో నామినేషన్ పత్రాలు ఆర్‌డిఒ మధులతకు అందజేశారు.

సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం

ప్రజాశక్తి-కోవూరు

రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నా ఈ ఐదేళ్ళ ప్రజలకు 2.75 లక్షల కోట్ల మేర సంక్షేమ ఫలాలు అందించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల హృదయాల్లో కొలువయ్యారని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. గురువారం నామినేషన్ అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన, బీజేపీ, టీడీపీలు ఒక్కటైనా జగన్మోహన్‌రెడ్డిని ఏమీ చేయలేరన్నారు. ఎన్డీఏ కూటమిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఇప్పటికే ప్రజలు రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయానికే ఓట్లు వేయాలని నిర్ణయించుకున్నారన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ నల్లపరెడ్డి

సంక్షేమ ప్రభుత్వానికే ప్రజల మద్దతు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్రంలో సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందజేసిన సంక్షేమంతో ప్రతి వార్డులో, ప్రతి గ్రామంలో ఓట్లు అడిగేందుకు వెళ్తున్న తమకు విశేష స్పందన లభిస్తోందని, రానున్న ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టడం ఖాయమని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాతృమూర్తి మేకపాటి మణిమంజరి పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో వైసిపి ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి సతీమణి సునంద, కుమార్తె నేహాలతో కలసి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి వార్డులో ప్రజలకు వారికి ఘన స్వాగతం పలుకుతూ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎంపి అభ్యర్థిగా వేణుంబాక విజయసాయి రెడ్డిని, ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కరపత్రాలను అందజేస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం మేకపాటి మణిమంజరి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దగ్గర నుంచి ప్రతి శాసనసభ్యుడు అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు అందచేశారని, ఆత్మకూరు నియోజకవర్గంలో దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి, ఎంఎల్ఎగా విక్రమ్ రెడ్డిలు స్వంత నిధులతో కూడా అభివృద్ధి చేశారని వివరించారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలందరినీ కలిసేందుకు మేమంతా సిద్ధం అనే పేరుతో బస్సుయాత్ర నిర్వహిస్తుంటే విజయవాడలో ఆయనపై రాళ్లదాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రతిపక్షాలు ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలే కానీ ఇలాంటి దాడులకు పాల్పడడం సబబు కాదన్నారు. రాష్ట్రంలో 175 స్థానాల్లోనూ వైసిపి అభ్యర్థులు తప్పక విజయం సాధిస్తారన్నారు. ఎంపి విజయసాయిరెడ్డి సతీమణి సునందా రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తమకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, నెల్లూరు ఎంపి అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డి, ఎంఎల్ఎ అభ్యర్థిగా మేకపాటి విక్రమ్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాన్నారు. వారివెంట జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సి హెచ్ ఆదిశేషయ్య, పట్టణ కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, చిల్లూరు మంజుష, కౌన్సిలర్లు కౌసల్యమ్మ, తిరుపతమ్మ, గుడిసంధ్య, విజయ జ్యోతి, రాధిక, నౌషాద్ బేగం, స్వరూప రాణి తదితరులున్నారు.

ప్రచారం చేపడుతున్న మేకపాటి మణిమంజరి

ప్రజల ఆశీస్సులున్నాయ్..

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు తమపై మెండుగా ఉన్నాయని ప్రశాంతంగా ఐదు మందితో నామినేషన్ వేయాలని అనుకుంటే పార్టీపైన, తమపైన నమ్మకంతో వేలాది మంది ప్రజలు తమని ఆశీర్వదించారని, ఇది తాను జీవితంలో మర్చిపోలేనని కోవూరు టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. నామినేషన్ అనంతరం ఆమె మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కార్యకర్తలు, అభిమానుల మద్దతుతో నామినేషన్ వేయడం సంతోషంగా ఉందన్నారు. ఇది మా గెలుపునకు తొలిమెట్టే అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో వారికి మంచి చేయాలనే లక్ష్యంతో తాము ప్రజల ముందుకు వచ్చామన్నారు. 40 ఏళ్ల రాజకీయం అని చెప్పుకునే వారి చెర నుంచి కోవూరు. ప్రజలను విముక్తి చేయాలని నిర్ణయించామన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే తమ లక్ష్యం అన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం గురువారం నామినేషనకు వచ్చిన ప్రజా సందోహం చూస్తుంటే ప్రశాంత్ రెడ్డి గెలుస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు కోవూరులో ఆశించిన అభివృద్ధి కానరాలేదన్నారు. ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రావాలన్నారు. మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ వేమిరెడ్డి కుటుంబం డబ్బు కోసం రాజకీయాల్లోకి రాలేదన్నారు. కేవలం ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే పార్టీ మారారన్నారు. ఇలాంటి వ్యక్తులు గెలిస్తే జిల్లా మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. జాతీయ అధికార ప్రతినిధి దినేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంతి రెడ్డి గెలుపుకోసం ప్రతి ఒక్కరూ ఉన్న ఈ కొద్ది రోజులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, బీజేపీ నేత సురేంద్రరెడ్డి, జనసేన నేతలు హరరెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు ప్రసంగించారు.

నామినేషన్ వేసి వస్తున్న ప్రశాంతిరెడ్డి

నిహారికరెడ్డి ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి అభివృద్ధి మేకపాటి కుటుంబంతోనే సాధ్యమని, తన మామయ్య, ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిని గెలిపించాలని కోడలు మేకపాటి నిహారిక రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం నాలుగవ రోజు బ్రాహ్మణ వీధిలో జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు మండల నాయకులతో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ ఓటు వేయాలని అభ్యర్థించారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మే 13న జరిగే పోలింగ్ రోజు నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డికి, అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిలను గెలిపించాలన్నారు. జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం ప్రతి కుటుంబానికి అందడంతో గడపగడపలు మహిళలు మేకపాటి నిహారిక రెడ్డికి ఘన స్వాగతం పలుకుతూ అపూర్వ ఆదరణ చూపిస్తున్నారని తెలిపారు. ఈ ఆదరణ 13న జరిగే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులు ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. ప్రతిఒక్కరూ రాష్ట్ర అభివృద్ధి ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, ఉదయగిరి ప్రాంత అభివృద్ధి కోసం మేకపాటి రాజగోపాల్ రెడ్డిని, ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి, పుల్లాయపల్లి సర్పంచ్ అక్కి ప్రమీల, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మూలె సుబ్బారెడ్డి, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతి, ఉప సర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఎస్థాని, సీనియర్ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, ఎపి ఎంఆర్‌పిఎస్ నాయకులు నల్లిపోగు ప్రసాద్, నాయకులు సలీం ఉప్పుటూరు శీను, మాజీ సర్పంచ్ హక్కుల రెడ్డి పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న మేకపాటి నిహారిక

ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్

ప్రజాశక్తి-ఉదయగిరి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గురువారం నామినేషన్ల పర్వం ప్రారంభమైంది తొలిరోజు ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం ఒక నామినేషన్ దాఖలైంది. కొండాపురం మండలం కొమ్మి గ్రామానికి చెందిన చెరకూరి వేణుగోపాల్ (నాని) తన అనుచరులతో కలిసి వచ్చి ఇండిపెండెంట్ అభ్యర్థిగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల అధికారి రాజారమేష్ ప్రేమ్‌కుమార్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ నియోజక వర్గంలోని తాగునీటి సాగునీటి తీర్చేందుకు కృషి చేస్తానన్నారు. టిడిపి నాయకునిగా కార్యకర్తగా పనిచేశానని, ఆ పార్టీ తరపున పోటీ చేయాలని పార్టీ పెద్దలను కోరారని వారు అంగీకరించకపోవడంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ తెలిపారు.



20న చంద్రబాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఉదయగిరి

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను 20వ తేదీన విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి శాంతికుమారి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20న ఉదయగిరిలో జరిగే జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జయంతి వేడుకలు జరుగుతాయని ఈ వేడుకలను విజయవంతం చేయడానికి నియోజకవర్గ మహిళా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఫైర్‌స్టేషన్ ఎస్ఐ జాషువా తమ సిబ్బందితో కలిసి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. హాస్పిటల్‌లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎమర్జెన్సీ ఎగ్జిట్ వాడాలి లిఫ్ట్ వాడరాదన్నారు. ఫైర్ ఎక్స్టింగుషర్ ఎక్స్‌పైరీ డేట్ చెక్ చేసి వాటితో అగ్ని ప్రమాదాలు ఎలా నివారించాలో చేసి చూపించారు. అలాగే విరివిగా వాడుతున్నఎల్ పి జి గ్యాస్ సిలిండర్ ప్రమాదానికి గురైతే అగ్నిమాపక సిబ్బంది వచ్చే వరకు ఎదురు చూడకుండా ఎలా ఆర్పాలో ఫైర్ సిబ్బంది ప్రాక్టికల్‌గా చేసి చూపిస్తూ అక్కడి ప్రజలు, మహిళలతో చేయించారు. అగ్ని ప్రమాదాలు ఎలా నివారించాలో తెలుపు కరపత్రాలు పంపిణీ చేశారు. అగ్ని మాపక సిబ్బంది చేసిన కార్యక్రమాలను ప్రజలు, హాస్పిటల్ సిబ్బంది చూసి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్, మండల విస్తరణాధికారి కొండారెడ్డి, సిబ్బంది ఉన్నారు.



కోటారెడ్డి సన్మానం

ప్రజాశక్తి-కావలి

కావలి జనసేన పార్టీ ఆఫీస్‌కు నెల్లూరు ఉమ్మడి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్న కోటారెడ్డి విచ్చేసి, కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్‌ను కలిసి జనసేన పార్టీ తరుపున వారికి మద్దతు కోరారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ కోటారెడ్డి తమ పార్టీ కార్యాలయానికి విచ్చేసి, వారి తమ్ముడు నెల్లూరు ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి జనసేన పార్టీ తరుపున మద్దతు కోరారు. కార్యక్రమంలో జనసేన 4 మండలాల అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 909పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా, వీటిలో 727పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారనివేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 168పొగాకు బేళ్లను తిరస్కరించారన్నారు. వీటిలో ఎన్ఎస్68ఎన్ బి93సిఆర్ 07 ఉన్నాయని, అధిక బరువుతో ఉన్న14 పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారని తెలిపారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.255కాగా కనిష్ట ధర రూ.220, సగటు ధర రూ.227.63నమోదు కాగా, వేలంలో 17మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారన్నారు.

'ఆనం' ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఆనంకు స్వాగతం పలుకుతున్న నాయకులు

మండలంలోని కొండమీద కొండూరు, కొప్పురుపాడు, పొనుగోడు, సిబివరం గ్రామాల్లో ఆనం రామనారాయణరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఆనంకు స్థానికులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆనం మాట్లాడుతూ గతంలో ఆత్మకూరుకు తాను చేసిన అభివృద్ధి తప్ప ఈ 10 సంవత్సరాలలో మేకపాటి సోదరులు చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. అప్పట్లో తాను ఎంఎల్‌ఎగా ఉన్న సమయంలో రూ.3600 కోట్ల నిధులతో ఆత్మకూరు ప్రాంతాన్ని అభివృద్ధి చేశానని, అప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప ఈ పది సంవత్సరాలు జరిగిందేమీ లేదన్నారు. మళ్లీ ఎన్నికలు వచ్చాయని, మళ్లీ ప్రజల ముందుకు రావడం జరిగిందని, మరో అవకాశం ఇస్తే మిగిలిన పనులన్నీ పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తానన్నారు. వలంటీర్లకు వైసిపి నాయకులు రాజీనామాలు చేయమని ప్రలోభాలు గురి చేస్తున్నారని, వలంటీర్లు ఎవరూ రాజీనామాలు చేయాల్సిన అవసరం లేదని, తమ పని తాము నిబద్ధతతో చేసుకోవాలని సూచించారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే వలంటీర్లకు రూ.10వేలు జీతం అందిస్తామన్నారు. కప్పురుపాడు నుండి మండల కేంద్రమైన ఎఎస్‌పేటకు వెళ్లడానికి కల్వర్టు నిర్మించి రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరగా స్పందించిన ఆనం గెలిచిన వెంటనే ఆ పని పూర్తి చేస్తానన్నారు. అలాగే పొనుగోడు నుండి నెల్లూరుపాలెం వరకు రోడ్డు నిర్మాణం, శ్మశాన వాటిక అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయని అవి కూడా పూర్తి చేస్తానన్నారు. పలు గ్రామాల్లో అప్పట్లో తాను చేసిన కొన్ని పనులు మిగిలి ఉన్నాయని, అవి ఇప్పటికీ అలాగే ఉన్నాయని టిడిపి అధికారంలోకి వచ్చి ఎంఎల్ఎగా తాను గెలిచిన వెంటనే ఆ పనులను పూర్తి చేస్తానన్నారు. సిబివరం నుండి వింజమూరు మెయిన్ రోడ్డుకు లింకు రోడ్డు ఏర్పాటు గోబీ ఘాట్ గ్రామానికి ఆర్‌టిసి బస్సు తదితర సమస్యలను ఆ గ్రామ ప్రజలు తెలపడంతో తాను గెలవగానే అవి పూర్తి చేస్తానని హామీనిచ్చారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. రేపు జరగబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు ఉంటాయని ఒక ఓటు నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, మరో ఓటు ఎంఎల్ఎగా తనకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు అబ్బూరి రమేష్ నాయుడు, కాటంరెడ్డి నరసింహారెడ్డి, పులిమి సుధాకర్ రెడ్డి, దేవరాల హజరతయ్య, పొనుగోడు సర్పంచ్ పద్దయ్య, కప్పురుపాడు సర్పంచ్ కొమ్మి అనిలా, సిబివరం సర్పంచ్ లక్ష్మీ నరసయ్య ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం నేత 'దానం'కు నివాళులు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండల సిపిఎం సీనియర్ నాయకులు రాసగిరి దానం బుధవారం మరణించడంతో ఆయన మృతదేహాన్ని సిపిఎం సీనియర్ నేత తాళ్లూరి మాల్యాద్రి, బోగోలు మండలం సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, గడ్డం వెంకయ్య, బాలయ్య, శేషయ్య కాటయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ రాసగిరి దానం 2000 సంవత్సరం నుండి వ్యవసాయ కార్మిక పోరాటం చేసేవారని, తెల్లగుంట నీటి సమస్యపై అలుపెరగని పోరాటాలు చేశారన్నారు. మండల పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేసిన నాయకుడు అని, ఆయన లేని లోటు వారి కుటుంబ సభ్యులకు పార్టీకి ఎవరు తీర్చలేనిదని, మండల సిపిఎం ఆయనకు నివాళు లర్పిస్తున్నామని తెలిపారు.

రోడ్డు ప్రమాద బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి-కావలి

డాక్టర్ రామస్వామి హాస్పిటల్‌లో అన్నగారిపాలెం పంచాయతీ వెంకటేశ్వరపురం గ్రామానికి చెందిన కొండూరు జాలమ్మ, కొండూరు కుమారి, ప్రళయకావేరి గోవిందమ్మ, ప్రళయకావేరి రాములమ్మ, ఆవుల గోవిందమ్మ, కొండూరు మంగమ్మ, అక్కంగారి రమణమ్మ జీవన ఉపాధి కోసం గుడ్లూరుకు పనులకు వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న బాధితులను గురువారం ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పరామర్శించారు. డాక్టర్ రామస్వామిని బాధితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని ఎటువంటి వైద్య సహాయం కోసం అన్నివిధాల అండదండలుగా ఉంటానని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఎంఎల్ఎవెంట మత్స్యకార నాయకులు పాపారావు, రామచంద్రయ్య, తాతయ్య ఉన్నారు.

నేడు టిడిపి అభ్యర్థి నామినేషన్

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్యక్రిష్ణారెడ్డి

టిడిపి కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థిగా దగ్గుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) శుక్రవారం నామినేషన్ దాఖలు చేయనున్నారని టిడిపి నాయకులు తెలిపారు. ఈ మేరకు కావలి టిడిపి కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం ఉదయం 10 నుండి 10.30 మధ్య సమయంలో నామినేషన్‌కు సంబంధించిన ప్రాసెస్ మొత్తం టిడిపి కార్యాలయంలో పూర్తి చేసి మధ్యాహ్నం 12.20కు ఆర్‌డిఒ కార్యాలయంలో నిరాడంబరంగా నామినేషన్ దాఖలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలంతా సంఘీభావం తెలపాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, బీజేపీ నేత గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విరల్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పోతుగంటి అలేఖ్య, మొగిలి కల్లయ్య, పొట్లూరి శ్రీనివాసులు, మన్నవ రవిచంద్ర, బొట్లగుంట శ్రీహరి నాయుడు, గుండ్లపల్లి శివాజీ, వల్లేరి వెంకట కిరణ్ కుమార్, దావులూరి దేవకుమార్, తటవర్తి వాసు, జంపాని ప్రసాద్, షేక్ ఖాదర్ బాషా (ఇట్టు), షేక్ షాన్వాజ్, షేక్ రహీం, కొట రమేష్, శాంతికుమార్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో తనిఖీలు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో గురువారం నెల్లూరు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి ఆఫీసర్ డాక్టర్ ఎస్‌కె ఖాదరవల్లి ఆకస్మికంగా తనిఖీ చేసి టిబి, లెప్రసీ ఎయిడ్స్ వ్యాధుల చికిత్స విధానం గురించి రికార్డులను పరిశీలించారు. రికార్డుల తనిఖీలో భాగంగా ల్యాబ్ టెక్నీషియన్‌కు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో కోవూరు పల్లి వైద్య సిబ్బంది, టిబి నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కావలి రూరల్ :మత్స్యకారులకు పలు సంక్షేమ పథకాలు అందజేసి, సబ్సిడీలు ఇచ్చి మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపింది టిడిపి ప్రభుత్వం మాత్రమేనని ఎంఎల్ఎ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని అన్నగారి పాలెం పంచాయతీలోని పలు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలు పంచుతూ టిడిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా లక్ష్మీపురంలో ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబుకు సంపద సృష్టించడం తెలుసునని, అలా పెరిగిన ఆదాయాన్ని ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయడం చంద్రబాబుకే సాధ్యమన్నారు. సంక్షేమానికి అన్న సీనియర్ ఎన్‌టిఆర్ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు రావాలసిన అవసరం ఉందన్నారు. ఈ వైసిపి ప్రభుత్వంలో పరిశ్రమలు తరలి వెళ్లిపోవడం వల్ల యువతకు ఉపాధి లభించడం లేదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి అందించడం జరుగుతుందన్నారు. ఐదేళ్లగా వైసిపి అరాచకాలు శృతి మించాయన్నారు. కావలి ఎంఎల్ఎ అరాచకాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందన్నారు. గ్రావెల్, ఇసుక, మట్టి అన్నీ దోపిడీ చేశారని, ప్రశ్నించిన వారిపై దాడులు చేశారని తెలిపారు. అరాచక ఎంఎల్ఎను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒక్క అవకాశం ఇచ్చి భారీ మెజారిటీతో ఎంఎల్ఎగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, బిజెపి నేత గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, జనసేన రూరల్ మండల అధ్యక్షులు తిరుపతి స్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్యక్రిష్ణారెడ్డి

టిడిపిలో బోగోలు మాజీ సర్పంచ్ చేరిక

ప్రజాశక్తి-బిట్రగుంట



బోగోలు మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులతో సహా 70 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. బోగోలు మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు, వైసిపి నాయకులు బోగిరి యోహాన్, బోగిరి ప్రభాకర్ ఆధ్వర్యంలో వారి అనుచరులైన 70 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఎన్‌డిఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఐదేళ్ల పాలల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమాలను చేసినట్లు దాఖలాలు లేవని, బోగోలు మండలంలో దాహార్తిని తీర్చే మంచినీటి పథకాన్ని టిడిపి ప్రభుత్వంలో 95శాతం పైప్‌లైన్ పనులను పూర్తి చేస్తే గడిచిన ఐదు సంవత్సరాలలో ఐదు శాతం పని చెయ్యలేని చేతకాని ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని తెలిపారు. బోగోలు మండలం ప్రజలకు కనీసం తాగునీటి అవసరాలకు మంచి నీరు అందించలేని వైసిపి ప్రభుత్వానికి బోగోలు మండలం ప్రజలు గుడ్ బై చెప్పనున్నారని తెలిపారు. పార్టీలో నూతనంగా చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, మాజీ సోమశిల డైరెక్టర్ కండ్లగుంట మధుబాబు నాయుడు, పమిడి రవికుమార్, వేణుగోపాల్ రెడ్డి, జిల్లా నాయకులు ఎల్.సుధీర్ బాబు, లక్కాకుల మాధవరావు, దావీదు, అంజయ్య, విజయ్ యాదవ్, హరిబాబు, టిడిపి నాయకులు చెంచులక్ష్మీపురం కప్పరాల తిప్పు, అరవ-పాలెం, బోగోలు గ్రామస్తులు, బోగిరి ప్రభాకర్ యూత్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-వెంకటాచలం

సర్వేపల్లిలో ఏ ఊర్లో చూసినా సోమిరెడ్డి చేసిన అభివృద్ధి అని సోమిరెడ్డి సింధు రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చౌటపాలెం పంచాయతీ అనుపల్లిపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటిం టికి వెళ్లి సోమిరెడ్డి చేసిన అభివృద్ధి పనులను, చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. మే 13 న జరిగే ఎన్నికల్లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కోదండయ్య నాయుడు, శ్రీనివాసులు నాయుడు, మురళి నాయుడు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని ఎగువమిట్ట గ్రామంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగువమిట్ట గ్రామ ఉపసర్పంచ్ నెల్లూరు కృష్ణయ్య,వైసీపీ ఏడవ వార్డు మెంబర్ కోమరి శ్రీనివాసులు, వైసీపీ నాయకులు నాసిన మస్తానయ్య, సజ్జనపు కిరణ్ సోమిరెడ్డి సమక్షంలో వైసిపి నుండి టిడిపిలో చేరారు.వారికి సోమిరెడ్డి పార్టీ కండువాలు కప్పి టిడిపిలో ఆహ్వానించారు.

ప్రచారం చేస్తున్న దృశ్యం

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి జలదంకి:

టిడిపి మండల నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణవాసులు ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తమ్ముడు కాకర్ల సునీల్ మరదలు కాకర్ల సురేఖకు అపూర్వ స్వాగతం పలికారు. ఏ ఇంటికెళ్లిన సురేష్ అన్నకి మా ఓటు తెలుగుదేశం గెలుపే మా లక్ష్యం అంటూ మద్దతు పలికారు. ప్రజా సేవకులు నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ని గెలిపించాలని కోరారు. ఇంటింటికి తిరిగి బాబు షురిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేసిన సేవలు కాకర్ల సురేష్ కొనసాగిస్తున్న 16 పథకాల గురించి వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయక ఇంటింటికి తిరుగుతూ అవ్వ తాతలను పలకరిస్తూ ఆడపడుచుల దీవెనలు కోరుతూ అన్నదమ్ముల అప్యాయతను చూరగుంటు మండల నాయకత్వం వెంట నడువగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జలదంకి మండల టీడీపీ నాయకులు మధుమోహన్ రెడ్డి, వంటేరు జయచంద్రా రెడ్డి, పచ్చ పెంచలనా యుడు, కాకర్ల వెంకట్ అప్పలనాయుడు, పచ్చ మనీషా చౌదరి, పూనూరు భాస్కర్ రెడ్డి, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

పథకాల పేరుతో దగా

ప్రచారం చేస్తున్న నారాయణ కుమార్తె

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

వైసిపి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలన్ని కేవలం పేరుకే పరిమితమయ్యాయని, ఒక్కటి కూడా అమలుకి నోచుకోలేక ప్రజలను దగా చేసిందని మాజీ మంత్రి డాక్టర్ నారాయణ కుమార్తె సింధూర నారాయణ ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు నగరం 44వ డివిజన్ బార్నాస్ సెంటర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిసర ప్రాంతాల్లో ఆమె గురువారం పర్యటించారు. డివిజన్ లోని ప్రతి ఇంటికీ వెళ్లి 2014 నుంచి 2019 వరకు నారాయణ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకి ఆమె వివరించారు. ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని, పొంగూరు నారాయణలను గెలిపించాలని కోరారు. అనంతరం డాక్టర్ సింధూర పొంగూరు విలేకరులతో మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా సంక్షేమంతో పాటు అభివృద్ధి చేయాలన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా ఈ రెండింటిని మరచిపోయిందని ఎద్దేవా చేశారు.

మహిళా సాధికారతకు పెద్దపీట

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళా సాధికారతకు పెద్దపేట వేయనుందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ,ప్రతినెలా రూ.1500 ఆర్థికచేయూత ʼఅందించనుందని తెలిపారు. తల్లికి వందనం పథకం కింద ప్రతేదాది ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి వారి చదువుల కోసం రూ.15000 అందించేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగింది. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందించనుందని నెల్లూరు సిటీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు శరణి పేర్కొన్నారు.స్థానిక 11వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ పరిసర ప్రాంతంలో ఆమె గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎలాంటి అభివృద్ధిని చూడలేదన్నారు.నెల్లూరు నగరంలో తన తండ్రి నారాయణ ఎన్నో వ్యయ ప్రయాసలుకోర్చిఅండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను తీసుకొస్తే దానిని నామరూపాలు లేకుండా చేశారన్నారు.

టిడిపిలో భారీ చేరికలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నెల్లూరులోని మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు నివాసంలో వారి తమ్ముళ్లు కొమ్మి. రమేష్ నాయుడు, కొమ్మి. సిద్దుల నాయుడు, కొమ్మి.ప్రసాద్ నాయుడు, కొమ్మి. వెంకటేశ్వర్లు నాయుడు వైసిపిని వీడి గురువారం తెలుగుదేశం పార్టీ లో చేరారు.వీరి అందరితో పాటు చేజెర్ల మండలానికి చెందిన అన్ని గ్రామల

నుంచి సర్పంచ్ లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు నేడు టిడిపి లో చేరారు.వీరందరికీ తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్, ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి , తాళ్లూరి గిరి నాయుడు, కొమ్మి లక్ష్మయ్య నాయుడు కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రూప్ కుమార్ యాదవ్, ఇతర పెద్దలు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో ర్యాలీ

టిడిపిలో చేరిన దృశ్యం

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మునగపాటి సునీత సుబ్బరాజు ఆధ్వర్యంలో ఆంజనేయులు దేవాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీగా నిర్వహించి ప్రతి అంగళ్లకు తిరుగుతూ తెలుగుదేశానికి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకొని మన మహిళలు అభివృద్ధి కోసం పాటుపడుతున్న టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తెలుగుదేశాన్ని గెలిపించి సంక్షేమ పథకాల అమలు చేస్తున్న మహిళలకు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రతి ఇంట్లో ఎంత మంది ఆడపిల్లలు ఉన్న వాళ్లకు నెలకు రూ.1500 అందజేస్తామని తెలిపారు. చదువుకున్న యువకులకు నిరుద్యోగ భృతి కూడా ఇస్తామని వివరించారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా చంద్రబాబునాయుడు ప్రభుత్వం వస్తే అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నాకిరెడ్డి జనార్ధన్ రెడ్డి, అగ్రహారం టిడిపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు శివారెడ్డి, కొత్తపల్లి నాయకులు నర్సారెడ్డి, నాయకులు కాశీం బాషా, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోకి వలసలు..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు సిటీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వలసల కొనసాగుతున్నాయి. నెల్లూరు నగరం గోమతి నగర్ లోని నారాయణ క్యాంప్ కార్యాలయంలో… మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ సమక్షంలో… గూడూరు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో 8వ డివిజన్‌కి చెందిన షేక్ షఫీ మిత్ర బృందంతోపాటు…పలువురు వైసీపీ వలంటీర్లు గురువారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికి నారాయణ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి అభినందించారు. చంద్రబాబు పాలన మెచ్చి తమ పార్టీలో చేరుతుండడం నిజంగా సంతోషంగా ఉందని తెలిపారు. టీడీపీలో చేరే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానంతోపాటు గౌరవం ఉంటుందని భరోసా ఇచ్చారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-వెంకటాచలం

నెల్లూరులోని వేదాయపాళెంలోని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కార్యాలయంలో గురువారం వెంకటాచలం పంచాయతీ వడ్డిపాలెం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు సోమిరెడ్డి సమక్షంలో వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో పేదలకు సాయం పేరుతో రైతులు, వ్యాపారాలు వ్యాపారవేత్తల వద్ద రూ.కోట్లు దండుకున్నారన్నారు. భూపంపిణీ పేరిట పేద ప్రజలకు తీరని ద్రోహం చేశారని విమర్శించారు. కార్యక్రమంలో గుమ్మడి రాజ యాదవ్, వలిపి మునిస్వామి, యామాల రాజేంద్ర, ఉప్పు రాఘవేంద్ర, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

27న పాలిసెట్ పరీక్ష

ప్రజాశక్తి-కావలి

పాలిసెట్ -2024 పరీక్ష 27వ తేదీన కావలిలోని రెండు వేదికలలో నిర్వహిస్తున్నట్లు కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.సుశీల్ కుమార్ ప్రియ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ రుద్రకోట, కావలి విశ్వోదయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఉదయగిరి రోడ్, కావలి రెండు సెంటర్‌లలో అవసరమైన అన్ని ఏర్పాట్లతో పరీక్ష ఏప్రిల్ 27, 2024న షెడ్యూల్ చేయబడిందని తెలిపారు. హాల్ టికెట్స్ ఇంటర్నెట్ సెంటర్‌లో గానీ లేదా గవర్నమెంట్ పాలిటెక్నిక్, రుద్రకోట కావలిలో మంజూరు చేస్తామని తెలిపారు. అదనంగా, విద్యార్థులు వారి ప్రిపరేషన్‌లో సహాయపడటానికి విశ్వోదయ బాలికల ఉన్నత పాఠశాలలో ఉచిత కోచింగ్ సెషన్‌లు నిర్వహిస్తున్నారు. ఇంకా, ఈ కోచింగ్ సెషన్‌లకు హాజరయ్యే 91మంది విద్యార్థులకు ఉచిత పాలిసెట్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయబడ్డాయన్నారు. ఏవైనా తదుపరి విచారణలు లేదా సమాచారం కోసం, దయచేసి సంబంధిత అధికారులను సంప్రదించాలని వారి ఫోన్ 9642255592, 9949022772, 9440707944 నెంబర్లను సంప్రదించాలని కోఆర్డినేటర్, ప్రిన్సిపాల్ ఏ.సుశీల్ కుమార్, ప్రియ తన ప్రకటనలో తెలిపారు.

ఎంఎల్ఎకు సమస్యలు పట్టవా..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

40యేళ్ల రాజకీయ చరిత్ర అని చెప్పుకునే స్థానిక ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి ప్రజల సమస్యలు పట్టవా అని కోవూరు నియోజకర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రశ్నించారు. గురువారం డేవిస్‌పేట గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా డేవిస్‌పేట గ్రామస్తులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రాబోతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే టిడిపి ప్రభుత్వం రావాలన్నారు. డేవిస్‌పేటలో ఉన్నా సమస్యల పరిష్కారానికి ఎన్నికల అనంతరం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, చెంచు కిషోర్‌బాబు, తన్నీరు మధు, కైలాసం శ్రీనివాసులరెడ్డి, నెల్లూరు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై మాక్‌డ్రిల్

ప్రజాశక్తి-నెల్లూరు : అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా నివారించేందుకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులకు వివరిస్తూ అగ్నిమాపక శాఖ అధికారులు మాక్ డ్రిల్ నిర్వహించారు. గురువారం నగరంలోని సిల్వర్ ఓకె పాఠశాల ఆవరణంలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జిల్లా అగ్నిమాపక అధికారి వాకా శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఈ మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్నట్లు నగర అధికారి వేణు గోపాల్ రావు పేర్కొన్నారు. పాఠశాలల్లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమా దాలు సంభవించిన సమయంలో మంటలను నియంత్రించేందుకు అందుబాటులో ఉన్న గ్యాస్‌ను ఏ విధంగా వినియోగించాలో విద్యార్థులకు వివరించారు. నగర అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు : సార్వత్రిక ఎన్నికలు జిల్లాలో శాంతియుతంగా, ప్రశాంతమైన వాతావరణం మధ్య ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకొనేందుకు పోలీసు యంత్రాంగం సర్వం సన్నద్ధం చేసింది. ఎస్‌పి కె.ఆరీఫ్ హాఫీజ్ ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు ఓటర్లకు 24 గంటలు అందుబాటులో ఉండేలా ప్రత్యేకంగా ఎన్నికలకు పోలీసు హెల్ప్ లైన్ నంబర్స్- 9440796385, 9392903413, ల్యాండ్ నంబర్: 0861-2328400 ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగపరంగా కల్పించబడిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా ఓటర్లను మభ్యపెట్టుట, ప్రలోభాలకు గురిచేస్తున్నట్లు, డబ్బు, మద్యం బహుమతులను ఇస్తున్నట్లు తెలిస్తే ప్రజలు 9440796385 లేదా 9392903413, ల్యాండ్ నంబర్:0861-2328400 లకు ఫోన్ లేదా ఫోటోలు పంపిన యెడల తక్షణ చర్యలు తీసుకోనబడునని సమాచారమిచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచబడునని తెలిపారు.

నేడు వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

మండలంలోని అయ్యావారి పల్లి, చుండి , అమ్మ పాలెం పంచాయతీలో ఎన్నికల ప్రచార కార్యక్రమం శుక్రవారం జరగనుంది. ఎంఎల్ఏ అభ్యర్థి ఇంటూరి మధు సూదన్ యాదవ్ పాల్గొంటారని మండల వైసిపి అధ్యక్షులు పరిటాల వీరాస్వామి తెలిపారు. జయప్రదం చేయాలని కోరారు.

ప్రజలపక్షాన నిలిచింది కమ్యూనిస్టులే..!

ఓటు అడిగే హక్కు వారికే ఉంది.. - సిపిఎం నగర నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రతి నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు, చేస్తూ వారి పక్షాన నిలిచేది కమ్యూనిస్టులు మాత్రమేనని ఇండియా ఫోరమ్ సిపిఎం నగర నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్ పేర్కొన్నారు. గురువారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నగర నియోజకవర్గ పరిధిలోని 16వ డివిజన్ ప్రాంతంలోని చిల్డ్రన్స్ పార్క్ ప్రాంతంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర నియోజవర్గ అసెంబ్లీ స్థానానికి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న మూలం రమేష్ మాట్లాడుతూ చిల్డ్రన్స్ పార్కు ప్రాంతంలో డంపింగ్ యార్డు ఉండేదని, డంపింగ్ యార్డు నుంచి దుర్గంధభరితమైన వాసన వెదజల్లుతుంటే చుట్టుప్రక్కల నివాసం ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడేవాన్నారు. దీనిపై సిపిఎం ఉద్యమించిందన్నారు. 1995లో ఆ నాడు మున్సిపాలిటీగా ఉన్న నెల్లూరులో వామపక్షపార్టీలకు చెందిన 8 మంది కౌన్సిలర్లు ఉండేవారని, వారు డంపింగ్ యార్డు సమస్యనుంచి ప్రజలకు విముక్తి కల్పించారని గుర్తు చేశారు. నగరానికి తూర్పు భాగాన నివాసముంటున్న ప్రజలు ఆస్పత్రులకు వెళ్లాలంటే విజయమహాల్ రైల్వే గేటు దాటి వెళ్లాల్సి ఉండేదన్నారు. ఈ మార్గం నుంచి వెళ్లే సమయంలో రైల్వే గేటు వేయడం వల్ల వాహనదారులు

ఓటర్లను అభ్యర్థిస్తున్న నగర నియోజికవర్గ సిపిఎం అభ్యర్థి మూలం రమేష్

ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధిగ మించేందుకు, రైల్వే గేటు దాటే సమయంలో చోటు చేసుకుంటున్న ప్రమాదాలను నివారించేందుకు బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణం కోసం అప్పటి కౌన్సిలర్ ఉన్నం బసవయ్య ఆధ్వర్యంలో పోరాటం చేసి విజయం సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో వామపక్ష పార్టీకి చెందిన అభ్యర్థికి ఓట్లు వేసి చట్టసభలకు పంపించడం ద్వారా నగర నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడాలన్నారు. సిపిఎం అభ్యర్థి ఎన్నికల గుర్తు సుత్తి, కొడవలి నక్షత్రం, నెల్లూరు పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.రాజు ఎన్నికల గుర్తు హస్తంపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సిపిఎం నాయకులు గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక సామాజిక కార్యకర్తగా, పూర్తి కాలం ప్రజాసేవకు అంకితమైన వ్యక్తి మూలం రమేష్ అన్నారు. అటువంటి వ్యక్తికి ఓట్లు వేసి గెలిపించి చట్టసభలకు పంపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. దేశంలో మతవిభజనలు తీసుకొచ్చేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని, ఆ పార్టీకి తొత్తుగా రాష్ట్రంలో అధికార పార్టీ పనిచేస్తుందని, ప్రతిపక్షం నేరుగా పొత్తు పెట్టుకొని ఈ ఎన్నికల్లో ప్రజల ముందుకు వస్తుందన్నారు. ప్రత్యా మ్నాయ రాజకీయం కోసం ప్రజలందరిని ఏకం చేస్తూ ఇండియా బ్లాక్ పేరుతో సిపిఎం , కాంగ్రెస్ , ఆమ్‌ఆద్మీ, విసికె పార్టీలు ఓటర్ల ముందుకు వస్తున్నాయన్నారు. ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో 16వ డివిజన్ సిపిఎం శాఖ నాయకులు కాయం శ్రీనివాసులు,కత్తి శ్రీని వాసులు, జి.నాగేశ్వరరావు, కిన్నెర కుమార్, మూలం ప్రసాద్, రాజా ఉన్నారు.

సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ గెలుపు కోరుతూ ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో రంగనాయకులపేట ప్రాంతంలో ప్రచారం చేశారు. నాయకులు కె. సురేష్ ,కె.శ్యాంసన్, ఎం. సుధాకర్, డి. లవన్ కుమార్ ,పి. సుబ్బయ్య ,టి. వెంకీ, కరిముల్లా ,సురేంద్ర ,హరి ,అంకయ్య ,పెంచలయ్య ,సుధాకర్ ,రత్నం ,భాస్కర్ పాల్గొన్నారు. 53వ డివిజన్, పెట్రోల్ బంక్ ప్రాంతంలో ఐద్వా సంఘం నాయకురాలు కె.పద్మా ఆధ్యవర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

24 లోపు తుది ఓటరు జాబితా : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఓటరు దరఖాస్తులను ఈనెల 24 లోగా పరిష్కరించి తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్ వెల్లడించారు. గురువారం ఎస్ ఆర్ శంకరన్ విసి హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈనెల 14 తో నూతన ఓటు నమోదుకు గడువు ముగిసిందన్నారు. ఓటు నమోదు కోసం వచ్చిన ఫామ్-6, ఓట్ల షిఫ్టింగ్ కోసం వచ్చిన ఫామ్-8 దరఖాస్తులను పరిష్కరించి ఈనెల 24లోగా తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామన్నారు. నామినేషన్లకు సంబంధించి ఈనెల 25 చివరి తేదీ అన్నారు. 26న స్క్రూటీని, ఉంటుం దన్నారు. 27, 28 సెలవు దినవుమలు అని చెప్పారు. 29వ తేదీ ఒక్కరోజు మాత్రమే ఉపసం హరణకు అవకాశముంటుందన్నారు. అదేరోజు మధ్యాహ్నం 3.15 గంటలకు అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తామన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ఇప్పటినుంచి అభ్యర్థుల వాహనాలకు మాత్రమే ప్రచారానికి అనుమతి ఉంటుందన్నారు. అన్ని ఆర్ఓ కార్యాలయాల్లో అనుమతులు పొందాలని పేర్కొన్నారు. అలాగే పార్టీ జిల్లా ప్రెసిడెంట్‌కు మాత్రం ఒక వాహనానికి అనుమతి ఉంటుందన్నారు. సెక్షన్ 127-ఎ ప్రకారం పత్రికల్లో ఇస్తున్న ప్రకటనలకు తప్పనిసరిగా పబ్లిషర్ పేరును ముద్రించాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సంజ నాసింహ, డిఆర్ఓ లవన్న, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైయస్సార్సీపి నుంచి జి నారాయణ, టిడిపి నుంచి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, రసూల్, బిజెపి నుంచి శ్రీనివాస్, కాంగ్రెస్ నుంచి బాల సుధాకర్, సీపీఐ నుంచి అజయ్‌కుమార్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, ఎన్నికల విభాగం అధికారులు ఆషర్, అశోక్ పాల్గొన్నారు.

సివిల్స్ విజేతకు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు : యుపిఎస్‌సి సివిల్స్‌లో సత్తా చాటడంతో పాటు 467 ర్యాంకు సాధించిన బాన్న వెంకటేష్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య సన్మానించారు. గురువారం నగరంలోని డిఎంఅండ్‌హెచ్‌ఓ ఛాంబర్‌లో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పిహెచ్‌సి సభ్యులు బైరి శంకర్రావు బంధువు, శ్రీకాకుళం జిల్లా అల్లాడిపేట గ్రామానికి చెందిన యువకుడు సివిల్స్ ఫలితాల్లో సత్తా చాటిన బాన్న వెంకటేష్ నగరానికి వచ్చిన సందర్భంగా సన్మానం చేశారు. డి.ఎం.హెచ్.ఓ బాన్న వెంకటేష్ మాట్లాడారు. పి హెచ్.పీ గౌరవ అధ్యక్షులు అనుముల జయప్రకాష్, నాయకులు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాదు, చిట్టూరి వీరయ్య, ఓటూరు మస్తానయ్య, పిడుగు వెంకటరమణయ్య, బైరి శంకర్రావు ఉన్నారు.

సివిల్స్ విజేతను సన్మానిస్తున్న దృశ్యం

ఎంపి అభ్యర్థిగా ఆర్‌పిఐ పార్టీ అభ్యర్థి ఎస్‌కె మాబు నామినేషన్ దాఖలు చేసున్న దృశ్యం

పార్లమెంట్‌కు ఒక్క నామినేషన్

ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరు పార్లమెంట్ స్థానానికి ఆర్‌పిఐ పార్టీ ఎంపి అభ్యర్థి ఎస్‌కె మాబు నామినేషన్ దాఖలు చేశారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లో ఎన్నికల అధికారి హరినారాయణన్ తన నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ నుంచి తాను పోటీచేస్తున్నానని బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన ఆర్‌పిఐ పార్టీ ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో బత్తల మధుసూదన్, షేక్ సలీం, బెల్లంకొండ ధనుంజయ, సుబ్బయ్య, మాస్టర్ ముసలి జయరాజు, తదితరులు పాల్గొన్నారు.